June - 2021

వేరుశనగ విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి - రేగిగుంట : రాస్ కృషి విజ్ఞాన కేంద్రం వారు శుక్రవారం వెదురుకుప్పం గ్రామానికి చెందిన 25 మంది రైతులకు ప్రదర్శన క్షేత్రాల నిమిత్తం అధిక దిగుబడినిచ్చే ధరణి అలాగే ధీరజ్ రకం వేరుశనగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ నందర్భంగా ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్ శ్రీనివాసులు మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రత మూనెగింజల పథకంలో భాగంగా ఈ ప్రదర్శన క్షేత్రాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. డాక్టర్ శ్రీనివాసులు, శ్రీలత, పద్మజా సుధాకర్ డాక్టర్ వి దివ్య, వెంకటేష్ గ్రామీణ వ్యవసాయ సహాయకులు ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

Andhrajyothy D...
aper.andhrajyothy.com

ఖరీఫ్ సాగుపై రైతులకు సలహాలు

రేగిగుంట, జూన్ 17: ఖరీఫ్ సీజన్‌లో వివిధ రకాల పంటల సాగుపై రాస్ శాస్త్రవేత్తలు సల హాలిచ్చారు. రేగిగుంట మండలం ఆంజనేయ పురం సమీపంలోని రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో గురు వారం ఫోన్‌ఇన్

రాస్ కేంద్రంలో ఫోన్ ఇన్ లైవ్ కార్యక్రమం

లైవ్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి రైతుల సమస్యలపై పలువురు శాస్త్రవేత్తలతో సలహాలు తీసుకున్నారు. కార్య క్రమంలో సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీని వాసులు, శాస్త్రవేత్తలు దివ్య, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

Andhrajyothy D...
aper.andhrajyothy.com

ఎరువుల వినియోగంపై అవగాహన

రేగిగుంట, జూన్ 18: ఖరీఫ్ సీజన్‌లో ఎరువుల వినియోగం పై రాస్ కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు అవ గాహన కల్పించారు. శుక్రవారం కరకంబాడి మార్గంలోని కేవీకే కేం ద్రం నుంచి ఆన్‌లైన్ ద్వారా పలువురు రైతులతో మాట్లాడారు. రసాయనిక, సేంద్రియ, జీవన ఎరు వుల యాజమాన్య పద్ధతులపై సూచనలిచ్చారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు శ్రీనివాసులు, ఎమ్మెస్ నాయుడు, ఆర్.రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో రైతులకు సూచనలు

మామిడి రైతులకు ఉచితంగా మామిడి కోత పరికరాలు పంపిణీ

వెదురుకుప్పం- ఆంధ్రవాణి, జూన్ 21: వెదురుకుప్పం మండలంలోని మామండూరు గ్రామంలో రాస్ కృషి విజ్ఞాన కేంద్రం తిరుపతి, గృహ విజ్ఞాన శాస్త్ర విభాగ శాస్త్రవేత్త డాక్టర్ ఏపి శ్రీలత, అగ్రాన శాస్త్రవేత్త పి ఎస్ సుధాకర్, వెదురుకుప్పం వ్యవసాయ అభివృద్ధి అధికారి ఈశ్వర్ రెడ్డి, వారి సమక్షంలో ప్రదర్శన క్షేత్రాల కార్యక్రమంలో భాగంగా సోమవారం మామండూరు గ్రామంలో బోఐఐ ఆర్ వారు ఉచితంగా మామిడి కాయ కోత పరికరాలు ఒక్కొక్కటి 20 మంది రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు ఈ పరికరం ఉపయోగాలు, అవగాహన, మరి ఆదుర్లు తొందరు, నాణ్యత ప్రమాణాల గురించి తెలియజేయడం జరిగింది. ఈ పరికరాలు ప్రతి ఒక్క మామిడి రైతులు ఉపయోగించుకుని అధిక లాభాలు పొందాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రెడ్డి, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ

శనివారం 26, జూన్ 2021

రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ

వెదురుకుప్పం- ఆంధ్రవాణి, జూన్ 25: వెదురుకుప్పం మండలంలోని రైతు భరోసా కేంద్రము రవుల పల్లి గ్రామము, వెదురుకుప్పం మండలం నందు పల్లా సిరి కేంద్రాన్ని రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్లా వెంకటులు సంక్రమించే రోగాలు నివారణ చర్యలు గురించి కృషి విజ్ఞాన కేంద్ర పల్లా శాస్త్రవేత్త పద్మ తెలిపారు. రైతులు అధిక దిగుబడి సాధించాలంటే నాణ్యమైన మిశ్రమ ఆహారం పెంచటంతో పాటు చల్లపడగుండు ఆనుమైన వాతావరణ పరిస్థితులను కల్పించాలామని పల్లపడగుండు రోగాలు రోగాలు రోగ నిరోధక ప్రతిమ పెంచుతూ నిర్వహించిన సాగులో చదక మెలుకువలు

సాధనాన్నారు. అనంతరం తూ కార్యక్రమం రైతులు చందోళనకు తగిన సూచనలు చేయుస్తున్నాయి చల్లపడగుండు రోగాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పల్లవి సాధనాలు నుంచి పల్లుగొళ్ల దిగుబడిని ఆసిస్టెంట్ ఈశ్వర్ రెడ్డి తదిత పొందుతారని తెలియ చేశారు. అనంతరం రైతులు పాల్గొన్నారు.

3/4

భూసారపరీక్షలతో అధిక దిగుబడులు

రేగిగుంట జూన్ 18 ప్రభాతవార్త

రైతులు అధిక దిగుబడుల సాధించాలన్నా ఎరువుల ఖర్చులు తగ్గించుకోవా లన్నా భూసారపరీక్షలపై సార్వజనులుండాలని తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనకేంద్రం సహసంచాలకులు డాక్టర్ ఎల్.ప్రకాశి అన్నారు. రేగిగుంట మండలంరైతుశిక్షణకేంద్రంలో శుక్రవారం రైతులకు ఆన్‌లైన్ ద్వారా వ్యవసాయంలో సమతుల ఎరువుల యాజమాన్యంపై శిక్షణాకార్యక్రమం నిర్వహించారు. తపసంరక్షణ ప్రకాశి మాట్లాడుతూ రైతులు దిగుమతులు ఎక్కువగా పొందాలంటే సేంద్రియ ఎరువులను వినియోగించుకోవాలన్నారు. ఆన్‌లైన్‌ప్రోగ్రామ్‌లో కృషివిజ్ఞానకేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు, పెంచలేశ్వర వ్యవసాయకళాశాల ప్రొఫెసర్ డాక్టర్ యుపిపి నాయుడు, శాస్త్రవేత్తలు నాగరాజు, రమీంద్రారెడ్డి, విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు సుధాకర్, దివ్య, పద్మజ, శ్రీలత, జిల్లాలోని వివిధ మండలాలనుండి వచ్చిన 51మంది రైతులు పాల్గొన్నారు.